**కథ**

# వలస పక్షులు

**ఆఫీసు నుండి యింటికి వస్తున్నాను. మనసెందుకో చిరాగ్గా వుంది. పగలంతా ఎలా గడిచినా, సాయంత్రం ఆహ్లాదకరంగా వుండాలి అని నా నమ్మకం. మనిషి జీవితంలాగా 'రోజు'ని కూడా నాలుగు భాగాలుగా విడగొడితే...**

ఉదయం ఏమీ తెలియని బాల్యంలాగా ఏదో చేసేయాలనే తాపత్రయంతో గడిచిపోతుంది. మధ్యాహ్నం యవ్వనంలాగే తొందరగా అయిపోతుంది. మనిషి నడివయసులాగా సాయంత్రం కాస్త ఆగి ఆలోచించుకునేట్టు వుంటుంది. ఇంక రాత్రి వృద్ధాప్యంలాగే ఏదో చెయ్యాలనే కోరిక వున్నా, చేసిన తప్పొప్పుల్ని తలుచుకుంటూ వుంటుంది. అటువంటి సాయంకాలం సరదాగా వుండాల్సిన నా మనసు ఎందుకు చిరాగ్గా వుంది?

నేనింక మూడు నెలల్లో రిటైరవబోతున్నాను. వచ్చే వారం రిటైరవుతున్న సుబ్బారావుగారికి ఎంత పెన్షన్ వస్తుందో ఏమిటో మా సెక్షన్ వాళ్ళు లెక్కగట్టి, పనిలోపనిగా రిటైర్‌మెంటు, వచ్చే డబ్బు అన్నీ లెక్కలు వేసి చెప్పేసారు.

"అయినా గోపాలకృష్ణగారికి డబ్బుతో పనేముంది" అన్నారెవరో.

"అవునవును. గోపాలకృష్ణగారిలాగే మా పిల్లలు సెటిలై వుంటే నేనెప్పుడో రిటైరయ్యేవాడిని" అన్నారు సుబ్బారావుగారు.

వాళ్ళ ధోరణి నాకు చిరాకు తెప్పించింది. డబ్బు అఖ్ఖర్లేని దెవరికి? కారు, ఇల్లు, నగలు, బ్యాంక్ బ్యాలెన్స్ ఎన్ని వున్నా యింకా కావాలనిపిస్తాయే...

ఆలోచనల్లోనే యింటికి వచ్చేసాను. రాగానే రుక్మిణి ఒక కవరు అందించింది. ఈ-మెయిల్స్, సెల్‌ఫోన్స్ ఎక్కువైన ఈరోజుల్లో పద్ధతిగా ఉత్తరాలు రాసే ఏకైక వ్యక్తి రామనాధంగారు. దాదాపు డెబ్భై సంవత్సరాలున్న ఆయన దస్తూరీ గుండ్రంగా అందంగా వుంది. ఆ తెలుగు దస్తూరీ చూసిన ఎవరైనా ఆయన ముప్పై సంవత్సరాలు యింగ్లీషు లెక్చరర్‌గా పనిచేశారంటే ఎవరూ నమ్మరు.

"ఏం రాశారండీ?" ఆతృతగా అడిగింది రుక్మిణి.

"కాసిని మంచినీళ్ళు తీసుకురా"

ఆ ఉత్తరంలో యిలా వుంది.

"చి.గోపాలకృష్ణని ఆశీర్వదించి వ్రాయునది. మేము క్షేమం. మీరిద్దరూ కులాసా అని తలుస్తాను. ఈ వూళ్ళో నీకు ఉన్న స్థలాన్ని అమ్మిపెట్టమని చెప్పావు. రాజమండ్రీ నుండి ఒక మార్వాడీ వచ్చి ఆ స్థలాన్ని కొంటానని అంటున్నాడు. నేనెంత బాధ్యత తీసుకున్నా, నువ్వు ఎంత నా మీద నమ్మకముంచినా యిటువంటి విషయాలు ముఖాముఖీగా మాట్లాడుకోవడం మంచిది. పైగా యిటువంటి వ్యవహారాలు ఒక రోజులో తేమిలేవి కావు. అందువలన నువ్వు నాలుగైదు రోజులు యిక్కడ వుండేట్లు శెలవుపెట్టుకొని రావలసింది. చి.సౌ.రుక్మిణిని కూడా తీసుకురమ్మని మీ పిన్నిగారు మరీ మరీ వ్రాయమంది. ఉంటాను.

ఆశీస్సులతో

రామనాథం."

ఆ ఉత్తరంలో విశేషాలు విని నాకంటే రుక్మిణి ఎక్కువ సంతోషించింది. "వచ్చేవారం వెళదాం. రేపు నీకు, నాకు రైలు టిక్కెట్టు తెస్తాను."

"అబ్బ... ఈ వయసులో ఆ రైలు ప్రయాణాలు నా వల్ల కాదు. మీరు వెళ్ళిరండి" అంది. "....యింతకీ ఎంత డబ్బు వస్తుందండీ?"

"కరెక్ట్‌గా తెలియదు. బహుశా 4,5 లక్షలు రావచ్చు"

"అంత డబ్బా? ఏం చేస్తారు?"

"ఏం చేద్దాం..నువ్వు చెప్పు"

"మనిద్దరం. అమ్మాయి, అల్లుడు అమెరికా వెడదాం..అబ్బాయి రమ్మంటున్నాడుగా.."

నాకు నవ్వొచ్చింది. "అల్లుడిని ఆఫీసువాళ్ళే అమెరికా పంపిస్తారని చెప్పాడుగా. మనం తీసుకువెళ్ళడం ఏమిటి?"

కాఫీ తాగి, స్నానం ముగించి వాకింగ్‌కి బయలుదేరాను. అలా నడుస్తూ వెడుతూంటే చిన్నప్పుడు స్కూలుకు నడిచి వెళ్ళడం గుర్తొస్తోంది. అప్పుడు మా వూళ్ళో హైస్కూలు లేదు. అక్కా, అన్నయ్యా, నేనూ యింకా, వూళ్ళో నలుగురైదుగురు పిల్లలం పక్క వూరి హైస్కూల్లో చదువుకోసం నడిచివెళ్ళే వాళ్ళం. దారిలో కనిపించే చెట్లు, వాటిమీద వాలే పక్షులు, వాటి అరుపులు, పక్షుల రంగులు, రకరకాలుగా కట్టే వాటి గూళ్ళు రోజా బొటానికల్ టూర్‌లాగే వుండేది. ఇప్పటిలా మనిషి ప్రకృతి పరిశీలకుడిగా కాకుండా ప్రకృతిలో ఒకడిలా వుండే రోజులవి. వాకింగ్ పూర్తి చేసి యింటిముఖం పట్టాను.

**ఈరంకి ప్రమీలాదాణి**

హైదరాబాద్ కార్పొరేషన్ దీపాలు ఒక్కొక్కటి వెలుగుతున్నాయి. మళ్ళీ మా పల్లెటూరులో లాంతరు చుట్టూ కూర్చుని చదువుకునే రోజులు గుర్తుకువచ్చాయి.

అప్పట్లో మా వూళ్ళో కరెంటు, హైస్కూలు రెండూ లేవు. విద్య, విద్యుత్ రెండింటికోసం మా నాన్నగారు, అప్పటికి యువకుడిగా వున్న ఈ రామనాధంగారు చాలా కృషి చేశారు. మా నాన్నగారు వ్యవసాయదారుడు. రామనాధంగారి తండ్రి మా వూళ్ళోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు. రామనాధంగారి తెలివి, చురుకుదనం చూసి మా నాన్నగారు ఆయన చదువుకి చాలా సాయం చేశారు. ఆ విధంగా రామనాధంగారికి మా కుటుంబం అంటే అభిమానమే కాదు, కృతజ్ఞత కూడా.

* * *

రాజమండ్రిలో రైలు దిగి ఆ పల్లెటూరికి బస్సులో వెళ్ళేసరికి ఉదయం 9 గంటలు అయింది. ఏప్రిల్ నెల ఎండ జాస్తిగానే వుంది. నేను వెళ్ళేసరికి రామనాధంగారు పంచాంగం చూసి ఎవరికో మంచిరోజు గురించి చెబుతున్నారు.

"నమస్కారమండి" అన్నాడు పలకరింపుగా.

"రావోయ్..గోపాలం..ప్రయాణం బాగా జరిగిందా?"

"బాగానే జరిగిందండి"

"మా కోడల్ని తీసుకు రాలేదేం?" మంచినీళ్ళు యిస్తూ అడిగారు రాజ్యలక్ష్మిగారు.

"ఈ వయసులో ఆవిడ ప్రయాణాలు చెయ్యలేదండి" ఆ జవాబు చెప్పడానికి నాకే సిగ్గేసింది. ఆంధ్రదేశంలోని పల్లెకు రాలేని వ్యక్తి అమెరికా ఎలా వెళుతుంది?

భోజనం చేస్తున్నాం. వాళ్ళ పెద్దకోడలు వడ్డిస్తోంది.

"ఇల్లు నిశ్శబ్దంగా వుంది. పిల్లలు కన్పించడం లేదేం?" అడిగాను.

"అబ్బాయి ఎమ్‌సెట్ కోచింగ్ కోసం విజయవాడలో వాళ్ళ బాబాయి దగ్గర వున్నాడు. అమ్మాయి టెన్త్ పరీక్షలు వ్రాసింది. శెలవులకి అమ్మమ్మగారింటికి వెళ్ళింది" అంది శారద.

"మీ పిల్లలు ఈ వూళ్ళో చదువుతున్నారా? ఈ తెలుగు మీడియంలో" ఆశ్చర్యంగా అడిగాను.

"అంత ఆశ్చర్యపోతావేమిటి? గోపాలం..మనందరం చదివింది తెలుగు మీడియంలో కాదా?" రామనాధం గారుఅన్నారు.

"నిజమే...అప్పుడు రెండు మీడియంలు లేవు. ఇప్పు



డందరూ
యింగ్లీషు మీడియం అంటున్నారుగా..”

“నేను యింగ్లీషు లెక్చరర్‌ను కావడంతో మీ పిన్నిగారితో సహా యింట్లో అందరం ఇంగ్లీష్ మాట్లాడతాం. శారదా! మీ పెళ్ళికి నేనేం కండీషన్ పెట్టాను చెప్పు” అన్నారు కోడలితో.

“కట్నం తీసుకోను అన్నారు” అంది శారద.

“ఊహు అది కాదు..ఇంకొకటి చెప్పు”

“హిందీ బాగా నేర్చుకోవాలి అన్నారు”

“అదీ..తను పెళ్ళి నాటికి హిందీ పరీక్షలు కొన్ని ప్యాసయింది. హిందీ ఎమ్మే చేయమని చెప్పాను. పల్లెటూరిలో వుండవలసి వుంటుందని అన్నాను. మన స్కూలు హైస్కూలు అయినప్పుడు..జిల్లా పరిషత్ వాళ్ళు హిందీ పండిట్‌ను వేసే దాకా తనే స్కూల్లో హిందీ చెప్పేది”

“మీ అబ్బాయి యిక్కడే డాక్టరు కదూ! యిన్నాళ్ళు ఈ పల్లెలో వుండడం గ్రేటే..” మనస్ఫూర్తిగా అన్నాను.

“మొదట్లో కాస్త యిబ్బందిపడ్డాడు. కుర్రతనం కదా! యిప్పుడు చుట్టుపక్కల 5, 6 గ్రామాలకి తనే డాక్టరు! డబ్బుకంటే ముఖ్యం..మంచి పేరు. అది వాడిని ఈ వూళ్ళో కట్టిపడేసింది.”

ఇంతలో ఫోన్ మోగింది. స్థలం కొనాలనుకున్న మార్వాడీ మనవరాలికి హఠాత్తుగా పెళ్ళి కుదిరిందిట. రేపే నిశ్చితార్థంట. వీలైతే సోమవారం వస్తానని, ఈలోగా స్థలం ఎవరికీ యివ్వద్దని.

“నీ స్థలం కొనాలనుకునేసరికి అతని మనవరాలికి పెళ్ళి కుదిరింది. అదీ అతని సెంటిమెంటు” అన్నారు రామనాథంగారు.

చేసేదిలేదు. ఉందామంటే ఈ వూళ్ళో హోటల్సు కూడా లేవు.

“పుట్టి పెరిగిన వూరిలో తెలిసిన మన మనుషుల మధ్య వుండటానికి అంత మొహమాటపడతావేమిటోయ్. ఉండిపో హాయిగా. కబుర్లు చెప్పుకుందాం” అన్నారు.

ఆ మధ్యాహ్నం నిద్ర ముగించి..సాయంత్రం షికారుకి బయలుదేరాను. ఊరు మారింది. రోడ్లు వేసారు. బస్టాండు ఏర్పాటైంది. నలుగురైదుగురు గ్రామస్థులు నన్ను గుర్తుపట్టారు. కానీ..నేనే వారిని పలకరించలేదు. ఊరికి యింకోవైపుగా మునివాటికలోని తులసిచెట్టు లాగా వుంది స్కూలు. ఎందుకనో ఊరు అటువైపుగా పెరగలేదు. గేట్లు మూసి వున్నాయి. ఆ గేట్ల సందుల్లోంచి

మరిచిపోయిన నా బాల్యం గుర్తొస్తుందేమో అన్నట్టు వెతుక్కోసాగాను. నా చూపులు అలా..అలా కొత్తగా కట్టిన రెండు గదులవైపు వెళ్ళాయి. వాటిమీద నాన్నగారి పేరు. నా గుండె ఝల్లుమంది. పిల్లలుగా మేము చేయలేనిది ఎవరు చేసారు...చదువుకోని ఆ వ్యవసాయదారుడు నాటిన చిన్నమొక్క యింతింతై..వటవృక్షమై చదువుకునే పిల్లలకు నీడనిస్తోంది. నేను తిరిగి వచ్చేసాను. రామనాధంగారింటి నుండి అయిదారుగురు వృద్ధులు వెళ్ళిపోతూన్నారు. వారు నన్ను గుర్తుపట్టి పలకరించారు. ఈసారి నేను కూడా వాళ్ళని పలకరించాను. "అయితే బాబూ మీరు వూరులో స్థలం అమ్మి అమెరికా వెళ్ళిపోతారన్న మాట" అన్నాడొకాయన.

"ఇంకా ఏమీ అనుకోలేదండీ"

"అనుకోవడానికేముంది బాబూ ఒక్కడే అబ్బాయి అంటున్నారు. అతను అమెరికాలో వున్నాడంటున్నారు. మీరు రిటైర్ అయ్యాక వెళ్ళిపోవచ్చునేమో.."

"చాలా సంతోషంబాబూ మిమ్మల్ని చూసినందుకు..ఎప్పుడైనా ఈ ప్రాంతాల కొస్తే కన్పిస్తూండండి" వాళ్ళు వెళ్ళారు.

"వచ్చావా..గోపాలం యిదిగో కొంచెం మంచినీళ్ళు తాగు" అంటూ యిచ్చారు. ఆయనెందుకో గంభీరంగా వున్నట్టు అన్పించింది.

"ఊరు చూసి వచ్చాను. చాలా మారింది" అన్నాను.

"మారింది. అది మంచికా..చెడ్డకా.."

## ఆవేశం-ఆవేదన

**శాస్త్రసాంకేతిక రంగాలు బాగా విస్తరించాక మన జీవితంలో ఎన్నో మార్పులు వచ్చేశాయి. సెల్‌ఫోన్లు, ఎస్‌ఎంఎస్‌లు, తాజాగా ఎంఎంఎస్‌లు. వీటితో సౌకర్యంతో పాటు కొన్ని ఇక్కట్లు కూడా ఉంటాయి. ఇప్పుడు మల్లికా షెరావత్ విషయంలో రెండోదే జరిగింది. ఓ విదేశీ వ్యక్తితో ఆమె ఓ అశ్లీల సన్నివేశంలో నటించినట్టు ఎంఎంఎస్ వచ్చింది. 'ఇది చూసి నేనెంతో షాక్ అయ్యాను. ఆవేశం, కోపం, ఆవేదన కూడా వచ్చింది. ఇలాంటివి పునరావృతం కాకుండా ఉండాలి' అంటోంది మల్లికా. ఈ సంఘటనతో ఇతర తారలు కూడా అప్రమత్తం అవుతున్నారు.**

"మంచికే..రోడ్లు, చెట్లు, బస్టాండ్, స్కూలు బిల్డింగ్.."

"పేకాట ఆడే క్లబ్బు..పూర్తి చేశారు రామనాధంగారు.."

"అది కూడా వుందా..ఈ వూరిలో" ఆశ్చర్యపోయాను.

"అవును...అందుకే ఆ వృద్ధులు వచ్చింది"

"అంటే..నాకు అర్థం కాలేదు."

"ఏముంది గోపాలం... వూరికి కాస్త దూరంలో ఒక యిల్లు తీసుకుని వుంటున్నారు వీరంతా..ఆ ప్రక్కనే పేకాట. ఈ పేకాట ఆడే క్లబ్బు పెట్టుకొని అర్ధరాత్రి దాకా నానాగోల చేస్తున్నారు. అదేమని అడిగితే వీళ్ళని కొట్టబోయారుట."

"అయినా..వీళ్ళెవరు? వీళ్ళకి యిళ్ళులేవా?..ఒంటరిగా ఎందుకు వుంటున్నారు?"

ఆయన నవ్వి.. "అది చెప్పాలంటే చాలా చెప్పాలి..పది పన్నెండేళ్ళ క్రితంవరకూ యింట్లోవుండే ముసలివాళ్ళని భరించలేక పిల్లలు వాళ్ళని వృద్ధుల శరణాలయంలో చేర్చేవారు అవునా?"

"అవును."

"ఇప్పుడా బాధలేదు..ఎవరి యిళ్ళు వాళ్ళకి ఎవరి వూళ్ళు వాళ్ళకి వృద్ధాశ్రమాలుగా తయారవుతున్నాయి. అర్థం కాలేదు కదూ! ఈ ముసలి వాళ్ళల్లో చాలామందికి పిల్లలున్నారు. కానీ కొంతమంది అమెరికాలో, సిటీల్లో స్థిర పడ్డారు. ఈ ముసలివాళ్ళు వాళ్ళ స్వేచ్ఛకి భంగమని, వీళ్ళు వుంటే కాస్త పెద్దయిల్లు అద్దెకి తీసుకోవాలనే ఆలోచనతో యిక్కడే వదిలి వెళ్ళిపోయారు."



వింటూంటే బాధగా వుంది. "ఆశ్చర్యం..సరే వీళ్ళకి భోజనం"

"ఒకరికొకరు సాయం చేసుకుంటూ వండుకుంటారు"

"మరి.. అనారోగ్యం చేస్తే.."

"నాలాంటి వాడికి కబురుపెడ్తారు"

"ఎంతమంది వున్నారు?"

"పదిహేనుమంది."

"మన వూరివాళ్ళు కూడా అమెరికాలో వున్నందుకు సంతోషించాలో, యిలా అన్యాయంగా ప్రవర్తిస్తున్నందుకు బాధపడాలో తెలియడం లేదు."

ఆయన చిన్నగా నవ్వి..."యిది మగవాళ్ళ పరిస్థితి. ఇలా కొంతమంది ఆడవాళ్ళు కూడా వున్నారు. వాళ్ళవి వేరే సమస్యలు. భార్యాభర్తలు కూడా కొంతమంది ఒంటరిగా వుంటున్నారు."

"దీనికి పరిష్కారం లేదంటారా?"

"ఉంది. ఉంటుంది. ఇందుకు గొప్పగా కాకపోయినా కొంచెం విశాలహృదయం వుండాలి"

"అన్నట్టు..యిందాక మన స్కూలు బిల్డింగ్ చూశాను. మా నాన్నగారిపేరుతో ఒక భవనం వుంది..అది మీరే కట్టించారు కదూ.."

"అవును గోపాలం. నా చదువుకి మీ నాన్నగారు చాలా సాయం చేశారు. ఎన్నడూ ఆయన యింత యిస్తున్నాను అని లెక్కగట్టుకోలేదు. నేను యింత తీసుకుంటున్నానని అనుకోలేదు. ఆయన దగ్గర 5 రూపాయలు వుంటే అదే నా చేతిలో పెట్టేవారు. నా చదువు పూర్తయి, ఉద్యోగం వచ్చేసరికి ఆయన లేరు. నిజం చెప్పొద్దు...ఆ డబ్బు నీకుగానీ, మీ అన్నయ్యగ్గానీ యివ్వాలన్పించలేదు. ఆ డబ్బు మీకు అవసరంలేని స్థితిలో మీరు వున్నారు. అందుకే ఈ పని చేశాను.."

"మంచిపని చేశారు. మేము చేయలేని పని మీరు చేసి నాన్నగారి పేరు శాశ్వతం చేశారు."

"గోపాలం..భోజనానికి రండి..ఆయనని ఈ వూరి విషయాలు కదిపావంటే తెల్లారిపోతుంది" రాజ్యలక్ష్మిగారు హెచ్చరించారు.

* * *

ఆ రాత్రి నాకు నిద్రపట్టలేదు. అలవాటులేని మధ్యాహ్నం నిద్ర. కొత్త ప్రదేశం. ఏవేవో ఆలోచనలు నన్ను నిద్రపోనీయడం లేదు. రామనాధంగారిల్లు బాగుంది. వీధిగేటుకి దూరంగా యిల్లు. గేటుకి యింటికి మధ్యగా బోలెడన్ని పూలమొక్కలు. విశాలంగా, అధునాతనంగా యిల్లు. పెరట్లో

చెట్లు. నాకు మేడమీద గది, యిచ్చారు. వాళ్ళంతా కిందగదుల్లో నిద్రపోతున్నారు. వెన్నెల చెట్లసందుల్లో నుండి గదిలోపడి నన్ను బాల్యంలోకి లాగుతోంది.

ఎన్నాళ్లైంది వెన్నెల చూసి...


కిటికీలోంచి వూరు కొద్దిగా కనబడుతోంది.

రామనాథంగారి యింటితో కలిపి పది, పది హేను డాబాలు ఉన్నాయి వూరిలో అంతే. ఊరంతా నిశ్శబ్దంగా...ఊహూ ప్రశాంతంగా వుంది. ఒకటి రెండు చోట్ల టీవీలగోల వినబ డుతున్నా అది నిశ్శబ్దాన్ని భంగ పరచడం లేదు. దూరంగా ఎక్కడో ఎవరో భక్తిగీతాలు పాడుతున్నారు. ఈరోజుల్లో కూడా యిలా పాడే వాళ్ళు న్నారా? చిన్నప్పుడు వేరుశనగ కోసి అది కుప్పవోసి నిద్ర రాకుండా రైతులు యిలాగే పాటలు పాడుతూండేవారు. బహుశా ఆ పాటల మాధుర్యం, యిప్పటివాళ్ళకి చెప్పినా అర్థం కాదేమో!

అయినా యిన్ని రోజులుగా రాని ఆ ఆలోచనలు యిప్పుడెందుకు వస్తున్నాయి. ఈ పల్లెటూరు ఎలా వుంటే నాకెందుకు? మా వాళ్ళందరూ నాన్నగారిచ్చిన ఆస్తిని అమ్మేసుకుని వాళ్ళ మనసనే 'మేప్'లోంచి ఈ వూరిని తుడిచేసారు. రేపో, మాపో, నేనూ అదే పని చెయ్యబోతు న్నాను. మరెందుకీ ఆలోచనలు?... కానీ అంతరాత్మ ఎక్కడో చెబుతోంది. జన్మ స్థలం..స్వర్గం కంటే గొప్పదని తెలుసుకో లేదా...అంటూ..

* * *

"ఏం గోపాలకృష్ణా..రాత్రి బాగా నిద్ర పట్టిందా?" పలకరించారు రామనాథం గారు.




"బాగానే నిద్రపట్టిందండి"

మా యిద్దరికీ చెప్పి వాళ్ళబ్బాయి హాస్పిటల్‌కి వెళ్ళిపో యాడు. నేను స్నానం చేసి వచ్చి పేపరు చదువుతు న్నాను. రామనాథంగారి దగ్గరకు ఎవరో ఒకరు వస్తూనే వున్నారు. మనవరాలు పుట్టింది, టైము నక్షత్రం చూడ మని..కూతురి పెళ్ళికి ఒక వెయ్యి రూపాయలైనా యివ్వ మనీ..యిలా ఎవరో ఒకరు వస్తూనే వున్నారు. ఆయన ఎవరి మీదా చిరాకు పడలేదు. అడిగినవారికి సలహాయో, సొమ్మో యిస్తూనే వున్నారు. ఇంతలో నిన్న సాయంత్రం వచ్చిన వృద్ధుల్లో ఒకరిద్దరు వచ్చారు. వాళ్ళు ఆందోళనగా వున్నారు. రాత్రి పేకాట ఆడే క్లబ్బు వాళ్ళకి వీళ్ళకి మళ్ళీ ఘర్షణ జరిగిందిట.

"ఇంక లాభం లేదు. వాళ్ళు మీ తలలు పగలకొడితే మీకు దిక్కెవరు? వచ్చి మావాడి హాస్పి టల్లో మేడమీద గదుల్లో వుండండి. వెళ్ళి మీ సామాన్లు తెచ్చుకోండి. నేనీలోగా హాస్పి టల్‌కి వస్తాను. ఒరేయ్ రామన్నా, బండి తీసుకువెళ్ళి వీళ్ళ సామాన్లు హాస్పిటల్‌కి తీసుకురా" అంటూ ఆయన బయలుదే రారు. "నేనూ వస్తానండీ" అంటూ వెంట పడ్డాను. "ఎండ ఎక్కువగా వుంది. రిక్షా ఏదైనా పిలవనా" అన్నాను.

"వద్దు...హాస్పిటల్ ఇక్కడికి మూడు వీధుల అవతల వుంది. నడిచి వెడదాం."

"పాపం...ఈ వృద్ధులు ఒంటరిగా బాధ పడుతున్నారు" సానుభూతిగా అన్నాను.

"నిజానికి ఒంటరివాళ్ళు వీళ్ళు కాదు గోపాలం. నేటి యువతరం"

"వాళ్ళకేం ఒంటరితనమండీ- పబ్స్, డిస్కోలు, కంప్యూ టర్ చదువులు, యింటర్‌నెట్‌లు, చదివేందుకు రకర కాల కోర్సులు...మన రోజుల్లో లేని స్వేచ్ఛా స్వాతం త్ర్యాలు.."

"అన్నింటినీ మించి ప్రేమరాహిత్యం" మధ్యలో అందు కున్నారాయన.

"అవును గోపాలం..యిప్పటి వాళ్ళకి నువ్వు చెప్పిన వన్నీ వున్నాయి. ప్రేమ తప్ప...మా మనవడి స్నేహితులు అప్పుడప్పుడు వస్తూంటారు. తినడానికి ఏం పెట్టినా ఆప్యాయంగా తింటారు. నన్ను చూసి కాస్త భయపడ్డా మీ పిన్నిగారితో, మా కోడలితో కబుర్లేసుకుం టారు. మన చిన్నప్పుడు మనం పొందిన ప్రేమాభిమానాలు కొంతైనా యిప్పటి వాళ్ళు పొందుతున్నారా? అనిపిస్తుంది. మన చిన్నతనంలో తల్లులు ఎవరూ ఉద్యో గాలు చేసేవారు కాదు. బడినుంచి యింటికి రాగానే మా అమ్మ కన్పించకపోతే నాకు కోపం వచ్చేది. 'నాయనమ్మ'. మన బాల్యంలో ఈ నాయనమ్మ గొప్ప క్యారెక్టరు. కోడలితో దెబ్బలాడే ముసలమ్మగారు కూడా మనవల్ని గారంగా చూసేది. వట వృక్షం మధ్య ఒక చిన్న పక్షిపిల్ల గూడు కడితే ఎంత నిశ్చింతగా వుంటుందో అంత నిశ్చింతగా, మనం పెరిగాం. ఉద్యోగాలు, బాధ్యతలు కుటుంబాలని దూరం చేస్తు న్నాయి. ఇంక టీవీలు మిగతా కమ్యూనికే షన్‌ను చంపేస్తున్నాయి."

"మీరు టి.వి. చూడరా"

"రాత్రివేళ వార్తలు చూస్తాను. చూశా వుగా ఎప్పుడూ ఏదో ఒక పని. ఆ ఛానెల్స్ చూస్తే కూడా నవ్వొస్తుంది. ప్రొద్దున్న ఒక అరగంట ఆధ్యాత్మిక కార్యక్రమాలుం టాయి. ఆ తరువాత రోజంతా చెప్పనవ

## కొత్త అవతారం


**పాకిస్తాన్ నటి మీరా బాలీవుడ్‌తో తన కంటూ స్థానం సంపాదించుకోవాలని భావి స్తోంది. ఓ బాలీవుడ్ చిత్రంలో సెక్సీగా నటించి అందర్నీ ఆశ్చర్యచకితుల్ని చేసిన ఈ భామ మాధురీదీక్షిత్‌లా నటించాలనుకుం టోంది. అందుకే నేను ఆమె మాధురీదీక్షిత్ సెక్రటరీతో మంతనాలు జరుపుతోంది. తాజాగా ఆమెని ఇప్పుడు పాకిస్తాన్ మాధురీ దీక్షిత్ అంటున్నారు. ఇదిలా ఉంటే ఆమెకి మన బాలీవుడ్‌లో ఆఫర్లు బాగానే వస్తున్నా యట.**



సరం లేదు. లెక్చరర్స్‌ని ఎలా ఏడిపించాలి, తల్లిదండ్రుల్ని ఎలా ఏడిపించుకుతినాలి? స్త్రీలను ఎలా చూడాలి...యివేగా..చాలా సినిమాల్లో హీరో అతని స్నేహితులు కలిసి తిరుగుతుంటారు. సంఘంలో ఎటువంటి వ్యక్తిని అయినా వీళ్ళ మాటల మాయాజాలంతో తీసి పారేస్తుంటారు. ఏ సాయంత్రమైనా ఎవరింటికైనా వెళ్ళి

## వెరైటీ పాత్రల్లో నాగ్

ఎప్పుడూ ఒకేరకం పాత్రలు పోషించడం ఎలాంటి నటులకైనా బోర్‌గా అన్పిస్తుంది. ఎప్పుడూ మొనాటనీకి దూరంగా ఉండే నాగార్జున ఇపుడో మంచి చిత్రంలో నటిస్తున్నాడు. సంతోషం, మన్మథుడు చిత్రాలతో యూత్‌ని ఆకట్టుకున్న నాగార్జున 'అన్నమయ్య' చిత్రం తర్వాత ఇప్పుడు శ్రీరామదాసుగా దర్శనం ఇవ్వబోతున్నాడు. మధ్య మధ్య మాస్, సూపర్ చిత్రాలతో అన్నివర్గాలకి దగ్గరయిన నాగార్జున తానెప్పుడూ వెరైటీగా నటించడానికే ప్రాధాన్యత ఇస్తానంటున్నాడు.



కబుర్లు చెబుదామంటే "వచ్చారా" అంటూ పలకరించి వాళ్ళు టి.వి. చూస్తారు. వెంటనే వచ్చేయడం బాగుండదని మనం ఆ టీవీ చూడవలసి వస్తుంది" ఆయన పకపకా నవ్వారు.

నిజమే..ఆయన చెప్పిన ప్రతి మాట అక్షర సత్యం. మాటల్లోనే ఆ వృద్ధులందరినీ హాస్పిటల్ మేడమీద మూడు గదుల్లో సర్దుకోమన్నారు. మేడ ఎక్కడం, దిగడం వాళ్ళకి కష్టమైనా ఒక వారం రోజుల్లో ఏదో ఒక ఏర్పాటు చేస్తామన్నారు ఆయన. హాస్పిటల్ నుండి యింటి ముఖం పట్టాము. గుడి దగ్గర చాలా మంది పిల్లలు 6 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల వరకూ ఏవో నేర్చుకుంటున్నారు.

"ఏమిటది"

"యిప్పుడు మనం చూసివచ్చామే..ఆ వృద్ధుల్లో కొందరు తెలుగు పద్యాలు నేర్పిస్తారు. భాగవతంలో పద్యాలు కూడా ఈ పిల్లలు చదువుతారు. ఇదికాక ఆడుకోవడానికి అన్ని రకాల సామాగ్రి వుంది. రమణగారు, శివనారాయణగారు అనేవాళ్ళు రిటైరయిన టీచర్లు వాళ్ళిద్దరు. ఇవన్నీ చూసుకుంటూంటారు."

"ఆదివారం పూటా టి.వి.ని వదిలి ఈ పిల్లలు రావడం ఆశ్చర్యంగా వుందే.."

"మొదట్లో కష్టమైంది. మా పెద్దకోడలు శారద, నేనూ, యింకా వూళ్ళో కొందరు పిల్లల్ని పిలుచుకొచ్చేవాళ్ళం. ఇప్పుడు వాళ్ళే వస్తున్నారు. దీనికి ఫీజు కూడా వుంది. అయిదు రూపాయలు. దానితో కొన్ని బుక్స్, కేసెట్స్ కొన్నాం. టేప్ రికార్డర్ వూళ్ళో ఒకాయన యిచ్చారు."

"అద్భుతం..మీరొక్కరూ యింతమందిని కలుపుకొని యిన్ని చెయ్యడం" సంతోషంగా అన్నాను.

"అట్టే పొగడకు గోపాలం. ఇందులో మీ పిన్నిగారి హస్తం కూడా వుంది. తను వాళ్ళ తల్లిదండ్రులకి ఒక్కతే కూతురు. మొదట్లో వాళ్ళ ఆస్తిని తీసుకోవడానికి నేను మొహమాట పడ్డాను. కానీ మగవాళ్ళం మా తండ్రిగారు ఆస్తి యిచ్చారని మనం ఎలా చెప్పుకుంటామో! వాళ్ళకి అలా చెప్పుకోవాలని ఆ ఆస్తి తీసుకోవాలని అన్పిస్తుంది కదా! ఆవిడ ఆస్తి మా వ్యక్తిగత అవసరాలు తీరిస్తే..నా సంపాదన యిలా కొద్దిగా ఖర్చుపెడుతూంటాను. పంటలు చేతికి వచ్చినప్పుడు గ్రామస్తులు కూడా చాలా సాయం చేస్తూంటారు."

"నమస్కారమండీ" అందంగా ఉన్న ఒక యువకుడు రామనాథంగారిని పలకరించాడు.

"ఏం దినేష్ బాగున్నావా? ఎప్పుడు ప్రయాణం?"

"సాయంత్రమేనండీ, హైదరాబాద్ వెళ్ళి అట్నుంచి అటే అమెరికా వెళుతున్నాను."

"మరి పెళ్ళెప్పుడు?"

"అక్టోబరులోనండి. అప్పుడు మళ్ళీ వస్తాను" అతను వెళ్ళిపోయాడు.

"ఇతను ఊళ్ళోకంతా పెద్దభూస్వామి నారాయణగారి కొడుకు. అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీరు" అన్నారు రామనాథంగారు.

"మన చిన్నపల్లెలో చదివి అంతవరకూ వెళ్ళారంటే గర్వంగా వుంది."

"కానీ..వీళ్ళని చూస్తే నాకు వలస పక్షులు గుర్తొస్తాయి గోపాలం..అవును. అవి ఆహారం కోసం ఋతుధర్మాన్ని బట్టి ఖండాంతరాలకు కూడా వెడతాయని మనం చదువుతాం. కానీ వీళ్ళు వీళ్ళ జ్ఞానాన్ని, శ్రమని పరాయి దేశానికి ధారపోస్తున్నారు."

"వాళ్ళ చదువుకు తగ్గ ఉద్యోగాలు యిక్కడ లేకపోతే ఏంచేస్తారు?"

"ఎందుకు వుండవు? లేకపోతే అందరూ కలిసి ఏదైనా ఆలోచించాలి. అంతేగాని యిలా.. నాకెందుకో నచ్చదు గోపాలం..వీళ్ళు సరే, అమెరికా పోతున్నారు. మన వాళ్ళు సిటీల్లో వుండడానికి యిష్టపడతారే గానీ తిరిగి మన వూరు మన ప్రాంతానికి వద్దామనుకుంటున్నారా? కొంతమంది పెద్దవాళ్ళు కూడా వాళ్ళతో విదేశాలకు వెళ్ళిపోయి అక్కడే స్థిరపడుతున్నారు. సమస్యలున్నాయి యిక్కడ-కాదనడం లేదు. కానీ అక్కడికి వెడితే ఏముంది? మేధావులంతా యిలా వలసపోతూంటే మన దేశం ఏమైపోతుంది?

నా చెంప ఛెళ్ళనిపించినట్లైంది.

నిజమే. నేను ఏం చేయబోతున్నాను?

ఈ పల్లెనుంచి పట్నంకు, పట్నం నుంచి అమెరికాకి నిచ్చెనలు వేస్తున్నాను. రామనాథంగారిలాంటి వ్యక్తిని మెచ్చుకోవడం తప్పితే నేనేం చెయ్యలేనా?

* * *

"డబ్బేదండీ.." రుక్మిణి అడిగింది.

"రామనాథంగారికి యిచ్చేసాను"

"మూడు లక్షలు ఆయనకి యిచ్చేశారా? మరి మన అమెరికా ప్రయాణం.."

"కావాలంటే నువ్వు వెళ్ళు. అబ్బాయి అన్ని ఏర్పాట్లు చేస్తాడు"

"మరి మీరు..?"

"నేను వలసపక్షిని కాదలచుకోలేదు."